# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 13-10-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**

2. **క్రీడలు శారీరిక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని హెూం శాఖ మంత్రి వి. అనిత పేర్కొన్నారు.**

3. **రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.**

4. **దేశంలో మౌలిక సదుపాయాలకై కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన పీఎం గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక ఈరోజుతో నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుంది.**

==========================

పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలో 4.32 ఎకరాల్లో నిర్మించిన రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ – సీఆర్డీఏ ప్రధాన కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూములిచ్చిన రైతులతో సంభాషించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, అమరావతి నిర్మాణానికి భూ సమీకరణ కొత్త విధానాన్ని తీసుకువచ్చామన్నారు. సీఆర్డీఏ భవనం ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభమన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి రైతుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 25 సెకన్లు

------------------------

విధి నిర్వహణలో ఉండే పోలీసులకు క్రీడలు శారీరిక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని హెూం శాఖ మంత్రి వి. అనిత తెలిపారు. అమరావతిలో ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న 2వ అఖిల భారత పోలీస్ వపర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ఆమె ఈరోజు ప్రారంభించారు. అనంతరం మంత్రి పోలీసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,

వాయిస్ 25 సెకన్లు

---------------------------

రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ–పీడీఎస్ బియ్యాన్ని గుర్తించే ర్యాపిడ్ కిట్స్‌లను విశాఖపట్నంలో ఆయన ఈరోజు ఆవిష్కరించారు. రాష్ట్రంలోని పోర్టుల నుంచి రవాణా అయ్యే ప్రతి సరకును పరిశీలించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పీడీఎస్ బియ్యాన్ని గుర్తించే విధానాన్ని అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 27 సెకన్లు

---------------------------

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2021లో ప్రారంభించిన పీఎం గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక ఈరోజుతో నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుంది. దేశ వ్యాప్తంగా ఉన్న బహుళవిధ రవాణా మార్గాల అనుసంధానతను పెంచడంతో పాటు, ఉద్యోగాల కల్పన కోసం ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, భారతదేశం మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన అమలులో ప్రధానమంత్రి గతిశక్తి మార్పును తీసుకువచ్చిందన్నారు. ప్రాంతాల అనుసంధానం, సరఫరా గొలుసు, రవాణా సామర్థ్యాన్ని ముందుకు తీసుకెళ్తూ, పీఎం గతిశక్తి వికసిత్ భారత్ ప్రయాణంలో ఒక మూలస్తంభంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని సమాచార, పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్‌కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్ష నిర్వహించారు. విశ్వనాథన్ అనంతపురం సబ్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

---------------------------

ఆధ్యాత్మిక క్షేత్రంగా శ్రీశైల ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని 20 సూత్రాల అమలు కమిటీ అధ్యక్షులు లంకా దినకర్ తెలిపారు. నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆయన ఈరోజు దర్శించుకున్నారు. ఈ నెల 16వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని లంకా దినకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ..

వాయిస్ 35 సెకన్లు

---------------------------

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వస్తు సేవల పన్ను – జీఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా మేలు జరుగుతుందని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్‌లో నిర్వహించిన జీఎస్టీ ప్రచార కార్యక్రమంలో ఆయన ఈరోజు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ,

వాయిస్ 27 సెకన్లు

-------------------------

అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు అందించవలసిన కార్డియో-పల్మనరీ రిససిటేషన్ - సిపిఆర్ ప్రక్రియపై అవగహన కల్పించేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు నుంచి అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నెల 17 వరకు దేశవ్యాప్తంగా జరిగే ఈ వారోత్సవాలలో ప్రజలకు సీపీఆర్ నిర్వహణపై ప్రచారం, శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

-------------------------

నైరుతి బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న దక్షిణ తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో... రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ పేర్కొన్నారు.

-------------------------

బాపట్ల జిల్లా చీరాలలో సముద్రస్నానానికి వెళ్లిన విద్యార్థులు అలల ఉద్ధృతికి గల్లంతయ్యారు. ఈ ఘటనలో నలుగురిని గజఈతగాళ్లు, పోలీసులు రక్షించగా, ముగ్గురు మృతి చెందారని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. నిన్న బాపట్లలో ఆయన మాట్లాడుతూ... గుంటూరు జిల్లా అమరావతిలో స్థానిక ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు సెలవురోజు కావడంతో స్నానం చేయడానికి సముద్రంలోకి దిగారని, ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి కొట్టుకుపోయారని తెలిపారు. మెరైన్ పోలీసులు వెంటనే స్పందించి గజ ఈతగాళ్ల సహాయంతో నలుగురుని సురక్షితంగా తీసుకొచ్చారని, మృతులు తెలంగాణకు చెందిన వారిగా గుర్తించామని వివరించారు.

=====================